


ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని మే 17వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. 52 పనులకు గాను 15 కోట్లు మంజూరు చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నిధులతో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, మురికికాలువలు, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు గాంధీ పార్క్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.


పత్తిపంట (ఫైల్)

మద్దతుధర పైనే.. ఆశలు

మండలాల వారీగా సాగు వివరాలిలా..

మండలం	రైతులు	పంటల సాగు విస్తీర్ణం
ఆదిలాబాద్ రూరల్	15,723	38,710
ఆదిలాబాద్ అర్బన్	168	469
బేల	17,126	41,317
బోరజ్	8,015	23,882
జైనథ్	11,221	32,862
మావల	587	1760
సాత్నాల	5,280	13,753
బజార్‌హత్నూర్	13,397	35,555
బోథ్	13,681	34,370
నేరడిగొండ	12,430	30,035
సోనాల	4,901	11,174
గుడిహత్నూర్	10,344	25,243
ఇచ్చోడ	11,140	31,727
సిరికొండ	7,793	22,115
భీంపూర్	9,376	28,724
తలమడుగు	14,313	35,539
తాంసి	6,237	17,489
గాదిగూడ	11,122	31,499
ఇంద్రవెల్లి	13,217	32,177
నార్నూర్	10,493	25,902
ఉట్నూర్	15,611	42,743

ఈ యేడు వానాకాలం.. సీజన్‌లో సాగు చేసిన వివిధ రకాల పంటల సాగు లెక్క తేలింది. జిల్లాలో జూలైలోనే దాదాపుగా పంటల సాగు పనులు పూర్తయినా.. క్రాప్‌బుకింగ్‌కు తీవ్ర జాప్యం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు క్షేత్రస్థాయిలో పంటల సర్వేకు ఆటంకంగా మారింది. జిల్లాలో 2లక్షల 12వేల 175 మంది రైతులు 5లక్షల 57వేల 57 ఎకరాల లో వివిధ రకాల పంటలను సాగు చేసినట్లు అధికారు లు లెక్కతేల్చారు. ప్రధానంగా పత్తి, సోయా, కంది, జొన్న, మొక్క జొన్న పంటలు సాగైనట్లు అధికారులు గుర్తించారు. అత్యధికంగా పత్తి పంటను 4లక్షల 8వేల 260.28 ఎకరాల్లో సాగు చేయగా.. కనిష్టంగా జొన్న 160.32 ఎకరాల్లో సాగైంది.

- జిల్లాలో 5లక్షల 57వేల 57 ఎకరాల్లో పంటల సాగు
- తగ్గిన కంది పంట సాగు... పెరిగిన మొక్కజొన్న సాగు
- క్రాప్ బుకింగ్ ఆధారంగానే పంటల కొనుగోళ్లు
- అధిక వర్షాలతో తారుమారైన దిగుబడుల అంచనాలు

ఆదిలాబాద్, అక్టోబరు 25(ఆంధ్ర జ్యోతి): జిల్లాలో ప్రతియేటా పత్తి పంటదే పెత్తనం అన్నట్లు గా కనిపిస్తుంది. దీని తర్వాత సోయా, కంది పంటలు రెండు మూడు స్థానాల్లో నిలుస్తున్నాయి. జిల్లాలో అధికంగా సారవంతమైన నల్ల రేగడి నేలలు ఉండడంతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. 80 శాతం పంటలను వర్షాధారంగానే పండించగా.. మిగితా 20 శాతం పంటలను బోరుబావులు, చెరువులు, ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్నారు. ఈ యేడు

పంటల వారీగా సాగు విస్తీర్ణం ఇలా..

పత్తి	:	4లక్షల 8260 ఎకరాలు
సోయా	:	69563 ఎకరాలు
కంది	:	42704 ఎకరాలు
వరి	:	1938 ఎకరాలు
జొన్న	:	160 ఎకరాలు
మొక్కజొన్న	:	33 వేల 933

పంటల లెక్కా తేలింది..

కురిసిన అధిక వర్షాలతో పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో రైతులు మద్దతు ధర పైనే భారీ ఆశలు పెట్టుకుంటున్నారు.

మొక్కజొన్న వైపు మొగ్గు

వానాకాలం సీజన్‌లో వర్షాధారంగా పండించే మొక్కజొన్న సాగువైపు రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా ఈ యేడు మొక్కజొన్న సాగు భారీగా పెరిగింది. 11,716 మంది రైతులు 33వేల 933.21 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే అవకాశం ఉండడంతో మొక్కజొన్నను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. అంతర్ పంటగా, విడిగా సాగు చేసే కంది విస్తీర్ణం భారీగా తగ్గుతూ వస్తుంది. 42,789 మంది రైతులు ఈ సారి 42వేల 704 ఎకరాల్లో కందిని సాగు చేశారు. సోయాలో అంతర్‌పంటగా కందిని సాగు చేసేందుకు రైతులు మొగ్గుచూపడం లేదని తెలుస్తుంది. మొక్కజొన్నకు మద్దతు ధర కూడా పెరగడంతో వానాకాలం సీజన్‌లో ఈ పంటను సాగు చేస్తున్నారు.

సాగు లెక్కలే ఆధారం

పంటల సాగు లెక్కల ఆధారంగా కొనుగోళ్లకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే చేతికి వచ్చిన పత్తి, సోయా పంటలను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. క్రాప్‌బుకింగ్ ఆధారంగానే

(తరువాయి 6వ పేజీలో....)


స్నేహ బుక్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

కౌమార బాలికల సాధికారతకు తోడ్పాటు అందించాలి: కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కౌమార బాలికల సాధికారత, అభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి వర్గం చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'స్నేహ' కార్యక్రమం ప్రధాన లక్ష్యం 15-18 సంవత్సరాల వయస్సు గల యువతులను శక్తివంతం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతుల్లో సంపూర్ణ ఆరోగ్య అవగాహన, సరైన పోషకాహారం, సురక్షిత వాతావరణం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా దారితీస్తుందని వివరించారు. అధికారులు గ్రామాల వారీగా 15-18 సంవత్సరాల యువతులను గుర్తించి స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. యువతుల ఆర్థిక స్వావలంబన కోసం వీటిని బలోపేతం చేయాలన్నారు. సురక్షితత, భద్రత, పోషకాహారం, ఆర్థిక అవగాహన, మహిళా సాధికారత అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్నేహ గ్రూపులను గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమం, విద్య, వైద్యం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో కలిసి స్నేహ బుక్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డీఆర్‌డీవో రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, సీడీపీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పత్తి కొనుగోళ్లు

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రైతులకు మద్ధతు ధర లభించేలా సీసీఐ కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే జరగాలన్న ఆదేశాలు ఉన్నా యని, ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలను ముందుగానే పరీక్షించేందుకు మార్కెట్ యార్డులో ట్రయల్ రన్ నిర్వహించినట్లు వివరించారు. వ్యవసాయ శాఖ ఏఈవోల ఆధ్వర్యంలో 10 మంది రైతులను ఎంపిక చేసి, వారి పత్తిని గ్రామాల్లో ఆరబెట్టి తేమ శాతం 8 శాతం నుంచి 12 శాతం మధ్యగా నిర్ధారించారని,

(తరువాయి 6వ పేజీలో....)

పాఠశాలల తనిఖీ

ఉట్నూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగన్నపేట, లక్కారంలలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి రాపల్లి ఆశన్న అకస్మీక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యే విధంగా గుణాత్మక విద్య అందించాలన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను విద్యార్థి మరిచిపోకుండా ఉండడానికి అవసరమైతే కృత్యాధార విద్యాబోధన చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం మెరుగు పరచాలని మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు కైలాస్ మరియు ఉదారంలను ఆదేశించారు.


గంగన్నపేట పాఠశాలలో ఉపాధ్యాయుడి విద్య బోధన పరిశీలిస్తున్న ఎంఈవో ఆశన్న

ఉట్నూర్‌లో రేపటి నుంచి కార్తీక దీపోత్సవం

ఉట్నూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సోమవారం నుంచి రెండు రోజుల పాటు కార్తీక దపోత్సవం ఉట్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు కార్తిక దీ పోత్సవ సమితి ప్రతినిధులు తెలిఏరు. ఈ మేరకు దీపోత్సవ ప్రాంగణంలో శనివారం నుంచి ఏర్పాట్లు ప్రారంభించారు. మైదానాన్ని పరిశుభ్రంగా చేయించడంతో పాటు బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు గూగులావత్ శ్రీరామ్‌నాయక్, డాక్టర్ సాడగేరాజు గోపాల్‌లు తెలిపారు. ప్రతి యేటా నిర్వహిస్తున్న కార్తిక దీపోత్సవం తరహాలోనే ఈ సంవత్సరం నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో మహిళ భక్తులు హాజరై కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.


దీపోత్సవం ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

రోడ్డు నిర్మించి తీరుతాం

- గుబిడిలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

భీంపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ నుంచి కరంజి, గుబిడి వరకు బీటీ రోడ్డు, అవసరమైన చోట వంతెనలు నిర్మించి తీరుతాం అని ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం ఆయన గుబిడి, కరంజి గ్రామాలను సందర్శించారు. కరంజి నుంచి గుబిడి వరకు ఎనిమిది కిలో మీటర్ల తాత్కాలిక రోడ్డు నిర్మాణాన్ని అడ్డి భోజారెడ్డి, ఆడే గజేందర్‌ల శ్రద్ధతో తాత్కాలిక రోడ్డు నిర్మాణం పూర్తి కావడంపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా కరంజి, గుబిడి రోడ్లను నిర్మించి తీరుతాం అని హామీ ఇచ్చారు.


గుబిడిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న భోజారెడ్డి

పశువులకు ముందస్తు టీకాలు

- జిల్లా పశువైద్యాధికారి రామారావు

బోథ్, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తుగా మూడు లక్షల 50 వేల పశువులకు ఇంకా ఇవ్వడం జరుగుతుందని జిల్లా పశువైద్యాధికారి రామారావు పేర్కొన్నారు. శనివారం మండలంలో గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్ కార్యక్రమం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరుగుతుందన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న తమ సిబ్బంది అక్కడికి వెళ్లి పశువులకు టీకాలు ఇస్తారన్నారు. ఏ గ్రామంలోనైనా తప్పిపోతే గ్రామస్తులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంతేకాక పశువులకు ట్యాగింగ్ నెంబర్‌ను సైతం వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అయితే 42వేల గేదెలు మూడు లక్షల ఇరవై వేల ఆవులు ఎద్లు ఉన్నాయని వాటన్నింటికి టీకాలు ఇస్తామన్నారు. అయితే ప్రతి యేడాది పశుసంపద కరిగి పోతుందని దీంతో నూతనంగా పశువైద్యశాలలు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు ఏవి లేవన్నారు. అంతేకాక జిల్లాలో 20 పశువైద్య కేంద్రాలు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించమన్నారు. బోథ్, నేరడిగొండ మండలాల్లోని తరణం, సోనాల కౌట గ్రామాల్లో పశువైద్య కేంద్రాలను నిర్మించాలని నిర్ణయం తీసుకుంటున్నామన్నారు.



అకాల వర్షం.. అపార నష్టం

ఉట్నూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలోని దంతనపల్లి ప్రాంతంలో పంటలు దెబ్బతిన్నాయి. దంతనపల్లి, చెరువుగూడ ప్రాంతాల్లో రైతులు పండించిన వరి ధాన్యం పంట కోతకు వస్తున్న సమయంలో అకాల వర్షం కురిసి అన్నదాతలను ఇబ్బందులకు గురి చేసింది. దంతంపల్లి ప్రాంతంలో రైతులు చెరువుల కింద వరి ధాన్యం వందలాది ఎకరాలలో సాగు చేస్తుండగా కొందరు వరి తీసి ధాన్యం కుప్పలు పోయగా మరికొందరు రైతులు పంట చేతికి వస్తున్న సమయంలో అల్ప పీడనం ద్వారా ఏర్పడిన అకాల వర్షం తమకు నష్టం కలిగించిందని రైతులు సంతోష్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు తెలిపారు. దంతనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రాత్రి కురిసిన అకాల వర్షానికి వరి పంట పూర్తిగా పడిపోయి రైతులకి తీవ్ర నష్టాన్ని చేకూర్చిందని రైతులు వాపోతున్నారు. ఈ మేరకు వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. సాయికృష్ణకు ఫిర్యాదు చేయడంతో శనివారం పడిపోయిన పంటలన్ని సాయికృష్ణ సందర్శించి నష్టపోయిన పంట వివరాలని నమోదు చేశారు. అకాల వర్షం తమను నష్టాల్లో ముంచిందని రైతులు సందీప్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ధాన్యం తీసిన కొందరు రైతులు మాలగూడెం ప్రాంతంలో పంటను ఆరబోయగా రాత్రి కురుస్తున్న వర్షంతో పంట తడిసిపోయిందని రైతులు భూమన్న, ఎల్లన్న తెలిపారు. ఇదేకాకుండా మొక్కజోన్న ఆరబెట్టిన రైతుల పంటలు సైతం తడిసి ముద్ద కావడంతో రైతు లు పంటను ఎండబెడుతూ కనిపించారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.


దంతన్‌పల్లి ప్రాంతంలో నేలకొరిగిన వరి పంట


వరి పంట నష్టాన్ని ఏఈవోకు చూపెడుతున్న రైతులు

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను

సద్వి నియోగం చేసుకోవాలి

- ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్


7
ఖానాపూర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

మనస్తాపంతో యువకుడి బలవన్మరణం

7


బజార్‌హత్నూర్ చెరువు అలుగు వద్ద చేపలు పడుతున్న యువకులు

అలుగు దూకింది.. ఆశ తొణికింది

బజార్‌హత్నూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో రాత్రి 7 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. ఈ వర్షానికి బజార్‌హత్నూర్ మండల కేంద్రం సమీపంలోని చెరువు నిండి అలుగు పారింది. కాని ఈ ఏడాది చెరువులో చేపలు వేయలేదు. అయినా ప్రయత్నిస్తే కొన్నైనా దొరకక పోవునా అంటూ ఆశతో కొందరు ఔత్సాహికులు తమ ప్రయత్నం కొనసాగించారు. శనివారం వలల సహాయంతో చేపల వేట కొనసాగించగా ఆంధ్రజ్యోతి కంట పడ్డారు.

వచ్చే వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి

- డీఐఈవో గణేష్ జాదవ్

నేరడిగొండ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నేరడిగొండ వచ్చే వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని డీఐఈవో గణేష్ జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. ఇప్పటి నుంచి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. కళాశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి కళాశాలకు వచ్చేలా చర్యలు చేపట్టాల న్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తమ ప్రతిభను చాటాలన్నారు. ఉన్నత విద్య చదవాలంటే ఇంటర్మీడియట్ ఒక మెట్టు అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ సబానా తరన్నుమ్, అధ్యాపకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఐఈవో గణేష్ జాదవ్

హడావిడిగా పత్తి కొనుగోళ్ల ప్రారంభం

- మార్కెట్ యార్డుకు వచ్చేందుకే భయపడుతున్న ఎంపీ, ఎమ్మెల్యేలు
- మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజం

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గతంలో ఎన్నడూ లేని విధంగా పత్తి కొనుగోళ్లను గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభించడం ఎంతమేరకు సమంజసమని, రైతులకు భయపడే కొనుగోళ్ల ప్రక్రియను అతి తక్కువ మంది రైతులతో ప్రారంభించి అన్నదాతలను అవమానించారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని పత్తి కొనుగోళ్లను ముహూర్తం సాకు చూపి ప్రారంభించడాన్ని ఖండించారు. ఏళ్లుగా స్థానికంగా వస్తున్న పద్ధతిని విస్మరించడం సరికాదని, ఎంపీ, ఎమ్మెల్యేలు రైతులకు భయపడే కొనుగోళ్లను గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభించారని మండిపడ్డారు. ఎమ్మెల్యేకు ఎన్నికలు ముఖ్యమా, రైతులు ముఖ్యమా అని ప్రశ్నించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షంతో తడిసిన పంటలను కూడా పూర్తి మద్ధతు ధరతో కొనుగోలు చేశామని గుర్తు చేసిన ఆయన ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని మండలాల నుంచే రైతులను పిలిపించి కొనుగోళ్లను ప్రారంభించడం సరికాదని, ఇప్పటికైనా 27 నుంచి పూర్తిస్థాయిలో కొనుగోళ్ల ప్రారంభం అవుతున్నాయో లేదో కలెక్టర్ స్పష్టత ఇవ్వాల్సిన అవసరముందన్నారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. యాప్ గురించి కనీస అవగాహన లేని రైతులు ఏ విధంగా వినియోగించుకుంటారన్నారు. ఇప్పటికీ యాప్ ఓపెన్ కావడం లేదని, ఈ విషయంలో రైతుల సందేహాలను తీర్చే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు రైతులకు భయపడే పత్తి కొనుగోళ్ల అంటేనే వెనకడుగు వేస్తున్నారని ధ్వజమెత్తారు. వాతావరణ పరిస్థితుల కు అనుగుణంగా తేమ శాతం సడలించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో ఎంపీ, ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి జోగు రామన్న


పరీక్ష విధానాన్ని పరిశీలిస్తున్న గుగ్లోత్ అంబారావు

విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి

నేరడిగొండ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారి స్తున్నామని కుంటాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గుగ్లోత్ అంబారావ్ అన్నారు. శనివారం మండలంలోని కుంటాల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థులు రాస్తున్న సమ్మెటివ్ అసెస్మెంట్ (ఎస్ఏ-1) పరీక్ష విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపడుతున్నామ న్నారు.

ఏ అధికారి స్టాంపు కావాలన్నా అక్కడ రెడీ

అధికారులకు తెలియకుండానే సర్టిఫికెట్లు సిద్ధం

బోథ్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలానికి చెందిన వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి తన వద్ద ఆ శాఖకు చెందిన అధికారుల స్టాంపులు అన్ని తయారు చేయించి తన వద్ద తీసుకొని అవసరం ఉన్నప్పుడు అధికారులకు తెలియకుండానే వాటిని ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. అయితే ఆ ఉద్యోగికి పై అధికారుల సర్టిఫికెట్లు అవసరం ఉన్నప్పుడు వాటిని వాడుకుని ఫోర్జరీ సంతకాలు చేసి సర్టిఫికెట్లను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అయితే స దరు ఉద్యోగి దత్త మూడు రోజుల క్రితం ఆ ఉద్యోగి ఓ సర్టిఫికెట్‌ను సిద్ధం చేసి అధికారులకు సమర్పించిన సమాచారం వ్యవసాయ శాఖ అధికారులు ఫోర్జరీ సంతకాలతో తయారు చేసిన సర్టిఫికెట్లను పరిశీలిస్తే వాస్తవాలు బయట పడే అస్కారం ఉంది. కాగా కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు ఈ విధమైన సర్టిఫికెట్లను తయారు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

రేపు రైతుల ధర్నా

బోథ్, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంట ఇంటికి చేరుకుని పది రోజులుగా వస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలు సోయాబీన్, శనగ పంటలను కొనుగోలు చేయడంలో విఫలం కావడానికి నిరసిస్తూ మండల కేంద్రంలో ఈ నెల 27 సోమవారం మండల రైతుల సమక్షంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతులు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కొనసాగుతున్న గాలికుంటు టీకాల కార్యక్రమం


చింతలబోరిలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

బోథ్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సోనాల మండలంలో శనివారం వ్యాధి టీకాల కార్యక్రమం కొనసాగింది. పశువైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతు పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ దీ పురతన్‌తో పాటు సిబ్బంది మహేందర్, బాలాజి ఉన్నారు.

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆదిలాబాద్ జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్


కళాశాలలో అధ్యాపకులతో సమావేశమైన డీఐఈవో జాదవ్ గణేష్

బజార్ హత్నూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కళాశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి అధ్యాపకులతో సమావేశమాయ్యారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్ సునీల్‌ను ఆదేశించారు. అదేవిధంగా సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ సకాలంలో పూర్తి చేయించాలన్నారు. ఈ సందర్భంగా అడ్మిషన్ రిజిస్టర్, అటెండన్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. వారితో డీఐఈవో ఆఫీస్ సూపరింటెండెంట్ మొహసీన్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఉన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు వృథా కావు


ఇచ్చోడలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ఇచ్చోడ, అక్టోబరు, 25 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరవీరుల త్యాగాలు వృథా కావని ఇచ్చోడ ఎస్సై పురుషోత్తం అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నానక్ సింగ్, దత్తాత్రేయ, భూమేష్, అరుణ్, సిద్దార్థ్, కిషోర్, లక్ష్మి, పూజ, రోజా, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన


పిప్పల్‌కోటిలో ఇందిరమ్మ ఇళ్ల ఫొటోలను యాప్ ద్వారా అప్‌లోడ్ చేయిస్తున్న గోపాల కృష్ణారెడ్డి

భీంపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్పల్‌కోటిలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో గోపాలకృష్ణరెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యుడు దాసరి రమేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు వారి ఫోన్‌లలో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని తమ ఇళ్ల నిర్మాణ దశలను పొందుపర్చాల్సి ఉంటుందని, అయితేనే దశల వారీగా బిల్లులు వస్తాయని వివరించారు. ఇళ్ళ నాణ్యతగా నిర్మించుకోవాలన్నారు. ఆయనతో పంచాయితీ కార్యదర్శి సతీష్, కారోబార్ ఈరన్నలు ఉన్నారు.

అర్హత లేని ఉపాధ్యాయులను తొలగించాలి

ఉట్నూర్, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్హతలు లేని ఉపాధ్యాయులను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి రాపల్లి ఆశన్నకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధరణి రాజేశ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులను నియమించడం వల్ల విద్యార్థులకు సరైన విద్యాబోధన అందడం లేదని, భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ఉట్నూర్ మండల కేంద్రంలో పలు ప్రైవేట్ విద్యా సంస్థలల్లో అర్హత లేని వారికి ఉద్యోగ అవకాశం కల్పించి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారన్నారు. విద్యారంగాన్ని కేవలం వ్యాపార దృక్పథంతో చూస్తూ సర్కార్ నిబంధనలకు విరుద్ధంగా కనీస అర్హత లేని ఉపాధ్యాయులకు ఉద్యోగం ఇవ్వడం పట్ల నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. దీంతో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. సర్కార్ నిబంధనల ఉల్లంఘన ప్రకారం భారతదేశంలో ఉచిత నిర్బంధ విద్యా హక్కు (ఆర్‌టీఈ) చట్టం ప్రకారం ప్రాథమిక స్థాయి నర్సరీ నుంచి 5వ తరగతి వరకు కనీస విద్యా అర్హత డీఈడీ లేదా బీఈడీ అర్హత కలిగి ఉండాలని, ఏ అర్హత లేక పోవడం వల్ల విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. అర్హత లేని ఉపాధ్యాయులను తక్షణమే రద్దు చేసి వారి స్థానంలో అర్హత కలిగి ఉపాధ్యాయులను నియమించి పాఠశాలలో విద్యా బోధిస్తున్న ఉపాధ్యాయుల విద్యార్హత పరిశీలించి ఆ ఉపాధ్యాయులు ఏం చదువుకున్నారో ఆ ఉపాధ్యాయుల యొక్క విద్యా అర్హతను మీ మీ పాఠశాలలలో నోటీసు బోర్డు పై పొందుపర్చగలరన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలలల పై జరిమానాలతో పాటు గుర్తింపు రద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలని దీని ద్వారా విద్యారంగంలో నాణ్యతను కాపాడాలని బీఆర్ఎస్వీ తరఫున ఎంఈఓని కలిసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజీబ్, దూట మహేందర్, బాబాశ్యామ్, అజ్మీరా జయచంద్ర, క్రాంతి కుమార్, బొడ్డునరేష్, మరికంటి కిరణ్, భాస్కర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సత్వరమే చేపట్టాలి: ఎంపీడీవో

బోథ్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సోనాల మండలానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సత్వరమే పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో దుర్గం రాజేశ్వర్ శనివారం మండల కేంద్రంలోని కార్యాలయంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందన్నారు. మండలం 27 ఇళ్ల నిర్మాణం జరిగే విధంగా లేవని ఈ విషయమై లబ్ధిదారులతో మాట్లాడి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతేకాక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వవద్దన్నారు. సమస్య ఏది ఉన్న తమ కార్యాలయానికి రావాలని ఆయన కోరారు.



మద్దతు ధర పైనే.. ఆశలు

(5వ పేజీ తరువాయి...)

దిగుబడి అంచనాలను వేస్తున్నారు. ఈయేడు పత్తి పంట ఎకరాన 8 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన 33 లక్షల క్వింటాళ్ల దిగుబడులు వస్తాయని అంచనాతో అధికారులు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 11 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే సోయా, కంది పంటల సాగు లెక్కలతో దిగుబడులను అంచనా వేస్తూ కొనుగోళ్లకు సిద్ధమవుతున్నారు.

దిగుబడులపై ప్రభావం

ఈ యేడు జిల్లాలో కురిసిన అధిక వర్షాలతో పంట దిగుబడులపై ప్రభావం పడుతుంది. ఎకరాన 8 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్న అంచనాలు తారుమారయ్యే అవకాశం కనిపిస్తుంది. ఎందుకంటే కురిసిన అధిక వర్షాలతో పంటల ఎదుగుదల నిలిచిపోయి దిగుబడులు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. దీంతో పంట కొనుగోళ్లపై ప్రభావం పడే అవకాశం కనిపిస్తుంది. అధికారిక లెక్కల ప్రకారం 33 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడులు వస్తాయని అంచనా వేయగా.. ఈ లెక్క తారుమారయ్యే అవకాశం ఉందంటున్నారు. ఎందుకంటే ఎకరాన 8 క్వింటాళ్ల పత్తి దిగుబడులు రావడం కష్టంగానే కనిపిస్తుందని రైతులు చెబుతున్నారు. ప్రతియేటా అధికారుల అంచనాలు తారుమారు కావడంతో పత్తి కొనుగోళ్లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రేపటి నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

(5వ పేజీ తరువాయి...)

అక్టోబర్ 24న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదిలాబాద్-ఏ, ఆదిలాబాద్-బీ కొనుగోలు కేం ద్రాలను ప్రాథమికంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నెల 27వ తేదీ నుంచి ప్రతీ రోజు ఉదయం తొమ్మిది గంటలకు రైతులు, జిన్నింగ్ మిల్ యజమానులు, సీసీఐ ప్రతినిధుల సమక్షంలో వేలం పాట ద్వారా ప్రైవేట్ ధర నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. తొలిరోజుకు ఆదిలాబాద్‌లో ఏ, బీ కేంద్రాల్లో మొత్తం 252 మంది రైతులు స్లాట్లు బుక్ చేసుకున్నారని, సుమారు 8,128 క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరగనున్నట్లు వెల్లడించారు. వాస్తవాలను తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయకూడదని, అసత్య ప్రచారాలకు తావు ఇవ్వొద్దని కోరారు చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, మద్ధతు ధర విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. శుక్రవారం జరిగిన ప్రాథమిక కొనుగోలు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతు ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. రైతులు అవాస్తవాలను నమ్మవద్దని, ఎలాంటి ఆందోళన చెందకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మద్ధతు ధర పొం దాలని కోరారు.

మొక్కజొన్న పంటల్లో 14 శాతం తేమ మించవద్దు

బోథ్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సోనాల మండలంలో మొక్కజొన్న పండించిన రైతులు పంటను అమ్ముకునేందుకు 14శాతం మించకుండా వెళ్లాలని సహకార సంఘం డైరెక్టర్ దూల బుక్కశెట్టి పేర్కొన్నారు. త్వరలోనే సోయాబీన్ పంట కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలం కారణంగా ఈ సారి సోనాల మార్కెట్లో పంట కొనుగోలు చేపట్టడం లేదన్నారు. సోనాల మార్కెట్లో తగిన ఏర్పాట్లు లేనందున బోథ్ మార్కెట్‌లోనే కొనుగోలు జరుగుతాయి అన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక


విద్యార్థిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ముథోల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాల ముథోల్ నుంచి అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థి పవార్ శ్రీరామ్‌ను శనివారం కళాశాల ప్రిన్సిపాల్ కనక మహాలక్ష్మి, స్పోర్ట్స్ఇన్‌చార్జి రహమాన్, గంగాధర్, ప్రశాంత్, అధ్యాపకులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఆదిలాబాద్‌లోని ప్రియదర్శిని స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని వారు తెలిపారు.

చట్టాలపై అవగాహన

నర్సాపూర్(జి), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఏఎస్సై శంకర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పోలీసులు శనివారం గుండంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శంకర్‌తో పాటు కానిస్టేబుళ్లు మోహన్, సంజీవ్, అవినాష్ పాల్గొన్నారు. వీరు హాజరైన గ్రామస్థులు, ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, సైబర్‌నేరాలు, అత్యవసర సహాయం కోసం డయల్ 100, టోల్ ఫ్రీ నెంబర్ 1930 వినియోగం గురించి వివరించారు. ఈ అవగాహన ద్వారా ప్రజలకు భద్రత, చట్టాలపై సమగ్ర సమాచారం అందించారు.

నవంబరు 13 లోపు ఫీజు చెల్లించాలి

● జిల్లా విద్యాధికారి భోజన్న

నిర్మల్ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : 2025-26 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుతూ మార్చి 2026లో జరిగే పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ఫీజును ఈ నెల 30 నుంచి నవంబరు 13 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించాలని డీఈవో దర్శనం భోజన్న తెలిపారు. 50 రూపాయల అపరాధ రుసుముతో నవంబరు 29 వరకు, 200ల అపరాధ రుసుముతో డిసెంబరు 11 వరకు, 500ల అపరాధ రుసుముతో డిసెంబరు 29 వరకు విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా నవంబరు 13లోగా ఫీజు చెల్లించేలా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు.

చిన్నారి శాన్వికకు సాయం

నర్సాపూర్(జి), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా, నర్సాపూర్ మండల కేంద్రానికి చెందిన శాన్విక (తండ్రి గన్నారం ధర్మరాజు, తల్లి దివ్యశ్రీ) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె వైద్య ఖర్చుల కోసం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురించిన 'చిన్నారిని ఆదుకోండి' అనే శీర్షికకు విశేష స్పందన లభించింది. ఈ స్పందన ద్వారా చిన్నారి కుటుంబానికి మొత్తం రూ. 1,01,000 ఆర్థిక సహాయం అందించారు. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్, సిబ్బంది చలించిపోయి రూ. 51,000లు అందించారు. నిర్మల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ సంఘ సభ్యుల నుంచి జమ చేసిన రూ. 50,000ల నగదును అందజేశారు. చిన్నారి తండ్రి విదేశాల్లో ఉండగా, ఈ క్లిష్ట సమయంలో దాతలు అందించిన ఈ రూ. 1,01,000 సహాయం కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చింది. 'చిన్నారిని ఆదుకోండి' శీర్షికకు స్పందించి దాతలకు కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చిన్నారి శాన్విక త్వరగా కోలుకోవాలని దాతలంతా ఆకాంక్షించారు.

సోయా కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

● రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.రాజు


తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

భైంసా, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రతికూల వాతవరణ పరిస్థితులతో కష్టనష్టాల పాలవుతున్న సోయా రైతాంగాన్ని ఆదుకునేందుకు గాను వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.రాజు డిమాండ్ చేశారు. శనివారం సంబంధిత విషయంలో భైంసా తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వానకాలపు సీజన్‌లో కురిసిన అధిక వర్షాలు, ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల మూలంగా సోయా రైతాంగం కోలుకోలేని రీతిలో నష్టపోయిందన్నారు. దిగుబడులు అంతంత మాత్రంగానే రావడంతో పాటు ప్రైవేట్ మార్కెట్ పరిధిలో సరియైన రీతిలో ధరలు లేకపోవడంతో మూలంగా సోయా రైతాంగం అపార నష్టాల పాలయ్యారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేయకపోవడం మూలంగా ప్రైవేట్ వ్యాపారులు నిర్ణయించిన ధరలకే దిగుబడులను విక్రయించుకోవాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయని వాపోయారు. సాగుకు పెట్టిన పెట్టుబడులు సైతం చేతిక రాక రైతన్నలు విలవిలలాడిపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సోయా రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని వెల్లడించారు. ఇందులో సంఘం ప్రతినిధులు దీనాజీ, అంబేద్కర్, సాయినాథ్, లక్ష్మన్న, భోజన్న పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

కుంటాల : కుంటాల మండలంలో గత కొద్ది రోజుల నుండి సోయా కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నివాసంలో కుంటాల మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు వినతి పత్రం అందజేశారు. కుంటాల మండలంలో ఈ ఏడాది కురిసిన వర్షాలకు సోయా దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని, కనీసం ప్రభుత్వం మద్దతు ధర కన్నా కొనుగోలు చేస్తే రైతులకు లాభం చేకూరుతుందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే జిల్లా ఇన్‌చార్జీ మంత్రితో పాటు మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌లకు మాట్లాడి త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


నర్సాపూర్‌లో పరామర్శిస్తున్న మాజీ మంత్రి

నర్సాపూర్(జి), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన కట్కం సంజీవ రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శనివారం పరామర్శించారు. ప్రస్తుతం దిలావర్‌పూర్‌లో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న కట్కం సంజీవ రెడ్డితో పాటు కుటుంబసభ్యులను ఆయన ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దివంగత తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామయ్య, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ ఛైర్మన్ ధర్మాజీ రాజేందర్, మాజీ అడెల్లి దేవస్థానం ఛైర్మన్ చందు, నాయకులు భూమేశ్వర్ రెడ్డి, నడిపొల్ల రవి, అమరేంద్ర, బర్కుంట గంగారాం, సాగర్, సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. వీరంతా సంజీవ రెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

సారంగాపూర్ : మండలంలో గల నాగాపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ప్రకాష్‌తండాలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన జాదవ్ బలరాం బాధిత కుటుంబంతో పాటు అడెల్లిలో మృతి చెందిన జువ్వాడి గంగారావు, కుటుంబాలను శనివారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను కుటుంబం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట నాయకులు అల్లోల మురళీధర్‌రెడ్డి, అట్లా మహిపాల్‌రెడ్డి, అయిటి చందు, మాధవ్‌రావు, రాజేందర్, ఉట్ల రాజేశ్వర్‌లతో పాటు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ


తానూర్‌లో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తానూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం తానూర్‌లోని రైతువేదికలో శనివారం ముథోల్ ఎమ్మెల్యే రామరావుపాటిల్ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ పేదింటి ఆడబిడ్డలకు వరమని అన్నారు. ఇటీవల వివాహం చేసుకున్న 61 మంది కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం జాతీయ అహార భద్రత పోషకాహార మిషన్‌లో భాగంగా రైతులకు యాసంగి పంట సాగు కోసం సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏంఎసీ ఛైర్మన్ ఆనంద్ రావు పటేల్, పీఏసీఎస్ ఛైర్మన్ నారాయణ్‌రావుపటేల్, అగ్రికల్చర్ ఏడీఏ, శ్రీనివాస్‌రాజు, అగ్రికల్చర్ ఏవో మనీషా, తహసీల్దార్ మహేంద్రనాథ్, మండల బీజేపీ అధ్యక్షులు పూంద్ర లక్ష్మణ్‌రెడ్డిలున్నారు.

చించాల గ్రామ బీసీ జేఏసీ కమిటీ ఎన్నిక


ఎన్నికైన బీసీ జేఏసీ కమిటీ

ముథోల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ మండలంలోని చించాల గ్రామ బీసీ జేఏసీ కమిటీని శనివారం ఏర్పాటు చేసినట్లు ఆ కమిటీ సభ్యులు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా పీసర సాయినాథ్ గౌడ్, అధ్యక్షులుగా కే. రఘువరన్, ఉపాధ్యక్షులుగా గోనె సాయిలు, పి. సాయినాథ్, కోశాధికారిగా ఎం. లచ్చారాం, ప్రధాన కార్యదర్శిగా జి. రాందాస్, కార్యదర్శిగా బి. సాయినాథ్, సలహాదారులుగా పి. లక్ష్మణ్, భీమేందర్, ఎస్. సాయినాథ్, జి. వెంకటి, పి. అంజు, యూ. రాజేశ్వర్‌లు ఎన్నికైనట్లు తెలిపారు.

బ్రేక్ డౌన్ పోల్ ఏర్పాటు


బ్రేక్ డౌన్ పోల్ ఏర్పాటు చేసిన దృశ్యం

నిర్మల్ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గత సంవత్సరంలో ఎండాకాలంలో జరిగినటువంటి విద్యుత్ ఇబ్బందులు గమనించి అడపా శ్రీకాంత్ ఏఈ సంజీవ్ దృష్టికి తీసుకెళ్లడంతో మళ్లీ రాబోయే వేసవి కాలంలో 33వార్డు భాగ్యనగర్ కాలనీ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా శనివారం భాగ్యనగర్ కాలనీ ఎన్టీఆర్ మార్గ్‌లో నూతన బ్రేడ్ డౌన్ పోల్‌ను (ఎమర్జెన్సీ ఆన్ ఫీడర్)ను ఏఈ ఆధ్వర్యంలో అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ సంజీవ్, ఫోర్‌మెన్ రాజేశ్వర్, లైన్ ఇన్స్‌పెక్టర్ ముఖీమ్, లైన్‌మెన్ రమేష్, లైన్‌మెన్లు పాల్గొని కాలనీకి ఉన్న సమస్యను తీర్చడం జరిగింది.

విద్యార్థినికి సన్మానం


ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినిని సన్మానిస్తున్న గ్రామస్థులు

మామడ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బండల ఖానాపూర్ గ్రామానికి చెందిన ముత్యం, స్వప్నల దంపతుల రెండోకుమార్తె అక్షిత ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో శనివారం గ్రామానికి చెందిన యువకులు ఆమెను ఘనంగా సన్మానించారు. పేద కుటుంబంలో పుట్టిన అక్షిత సీటు సాధించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో కష్టపడి చదివి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్, శ్రీను, ముత్యం, సచిన్, ముత్యం, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవాలి



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఏజెన్సీ అదనపు జిల్లా వైద్యాధికారి

ఇంద్రవెల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవాలని ఆహారం సమతుల్యత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని ఏజెన్సీ అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కుడ్మేత మనోహర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కిషోర బాలికలు ఆహారం బాగా తీసుకోవాలన్నారు. లేదంటే రక్తహీనత వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించేలా హాస్టళ్ల వసతులతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అనంతరం విద్యార్థినులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంట గదులను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పదో తరగతి విద్యార్థినులకు పరీక్షలా ఎలా రాయాలో మెళకువలు, సూచనలు అందించారు. కొంత మంది విద్యార్థినులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ ప్రకాష్, వైద్యురాలు డాక్టర్ పూజిత, సీహెచ్ఓ నాందేవ్, హెల్త్ సూపర్ వైజర్ పవార్ సురేష్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



విద్యార్థులకు షూలను అందజేస్తున్న డోంగ్రే మారుతి పటేల్

ఇంద్రవెల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బుద్ధనగర్ ఎస్సీ కాలనీలో ప్రాథమికోన్నత పాఠశాల -2లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా డోంగ్రే ప్రభాకర్ వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు షూల(బూట్లు) జతలు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాథోడ్ మానుకుమార్, హెచ్ఎం తోడసం చిత్రు, డోంగ్రేగణేష్ పటేల్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

తాంసిలో పోలీసుల సైకిల్ ర్యాలీ



తాంసిలో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

తాంసి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): తాంసి పోలీసుల అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని తాంసి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని పుర వీధుల గుండా తిరుగుతూ అమరవీరుల నామస్మరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జీవన్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు మరువలేని అన్నారు. పోలీసులు ప్రజలేనని పోలీసుల సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు. వాహనాలు నడిపే వాహనదారులు పూర్తి స్థాయి పత్రాలు పొంది ఉండాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పలువురు పిల్లలు, యువకులకు పోలీసులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఉత్తమ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిజాయితీని చాటుకున్న ఆలయ సిబ్బంది

బాసర, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన బాలాజీ అనే భక్తుడు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో బయలుదేరి వెళ్లాడు. ఈ క్రమంలో ఆలయం వద్ద రూ.15వేల విలువయిన తన మెబైల్ ఫోన్‌ను ఆలయంలో మర్చిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎన్ఎంఆర్ సిబ్బంది గంగాధర్, గంగామణి, చంద్రమోహన్ గుర్తించి ఆలయ సూపరింటెండెంట్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో భక్తుడికి పిలిపించి సెల్‌ఫోన్‌ను అప్పజెప్పారు. దీంతో నిజాయితీ చాటుకున్న సిబ్బందిని భక్తులతో పాటు అధికారులు అభినందించారు.

పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి

మావల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఇచ్చే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండలం కేంద్రంలో పశువులకు ఏడో విడత గాలికుంటు వ్యాధి నివారణలో భాగంగా పశు వైద్యాధికారి దూద్‌రాం రాథోడ్‌తో కలిసి గాలికుంటు టీకాలు వేసి మాట్లా డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి వల్ల పశువులకు కాళ్ల డెక్కలకు పుండ్లు ఏర్పడడం నోటిలో పుండ్లు రావడం వలన తినక నిరసించిపోతాయన్నారు. పాడిపశువులు పాలు ఇవ్వకపోవడం, సూడి పశువులు అబార్షన్ కావడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చే ఈ టీకాలను తప్పకుండా అన్ని పశువులకు ఇప్పించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 14 వరకు కొనసాగుతుంది. కాబట్టి ఇట్టి అవకాశాలను రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బందిని సహకరించి పశువులకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజేశ్వర్, రైతులు దినేశ్, ప్రశాంత్, సాగర్, సిబ్బంది సాయి, ప్రసాద్, సాయి ప్రసాద్, పోచన్న, గోపాల మిత్రుడురమేష్, మండల ఇన్‌చార్జి పశు వైద్య అధికారి డాక్టర్ దూద్ రామ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



గేదెలకు గాలికుంటు టీకాలు వేస్తున్న బోరంచు శ్రీకాంత్‌రెడ్డి,

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఖానాపూర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

» ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్/పెంబి,అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్నకొనుగోలు కేంద్రాలనురైతులు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఖానాపూర్‌లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలను కొనేందుకు ప్రభుత్వం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. రైతుల సౌకర్యార్థం తమ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. క్వింటాల్ మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధర రూ. 2,400లతో ఈకొనుగోలు కేంద్రంలో మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సెంటర్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూమన్న, వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోటసత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీచైర్మన్ సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, జిల్లా నాయకులు మడి గెల గంగాధర్, జంగిలి శంకర్, ఏఎంసీ కార్య దర్శి ఆజాం అలీ, పీఏసీఎస్ సీఈవో ఆశన్న, తదితరులు న్నారు.

పెంబి: పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని కోసగుట్ట గ్రామంలో పీవీటీజీలకు 33 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో ఎమ్మెల్యే భూమిపూజ చేసి మంజూరు పత్రాలు అందజేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇళ్లు లేని వారికి విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇళ్లు అందిస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇవ్వడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ఆదర్శనంగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి రంగంలో అభి వృద్ధి చేయడమే నాలక్ష్యంగా పని చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సల్ల స్వప్నిల్ రెడ్డి, ఎంపీడీవో రమేష్, ఎంపీవో అనిల్, కాంగ్రెస్ నాయకులు తులాల శంకర్, సుతారి రమేష్, ఖాన్, స్వామి, తదితరులు ఉన్నారు.

కుంటాలలో షెడ్డు నిర్మాణానికి భూమి



భూమిపూజ చేస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ,అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): నేరడిగొండ మండలం లోని కుంటాల గ్రామంలో రామారావు మహరాజ్ విగ్రహ (గోపురానికి) గ్రామస్థులతో కలిసి శనివారం భూమిపూజ చేశారు. అనంతరం గ్రామస్థులు ఆయనకి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ కుంటాల గ్రామములో గల రామారావు మహరాజ్ విగ్రహానికి గోపురం కోసం ఎందరో నాయకులకు విన్నవించినా ఎవరు పట్టించుకోలేదని, కుంటాలకు వచ్చిన ఆడే గజేందర్ దృష్టికి తీసుకొస్తే వెంటనే వారు రెండు లక్షలతో నిర్మాణానికి భూమి పూజ చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ.. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. సమస్యలు పరిష్కారించే విధంగా కృషిచేస్తనని, నేను మాటిస్తే తప్పకుండా నెరవేరుస్తా అని అన్నారు. వారివెంట బోథ్ వ్యవసా య మార్కెట్ ఉపాధ్యక్షుడు ఆడే వసంత్ రావు, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, బోథ్ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, గ్రామ నాయక్ బిక్కు నాయక్, గ్రామమాజీ సర్పంచ్ అశోక్, చిన్న బుగ్గరం మాజీ ఉప సర్పంచ్ వసంత్, నాయకులు బానోత్ వసంత్, కపిల్ దేవ్ ,రమేష్ ,అశోక్ ,లింగన్న సోమన్న, ప్రకాష్, ఖయ్యుం, జాదవ్ కిరణ్, రఘునాథ్ తదితరులు ఉన్నారు.

నాగుల చవితి ప్రత్యేక పూజలు



నాగదేవతకు పూజలు చేస్తున్న దృశ్యం

లోకేశ్వరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండలంలోని బాగాపూర్ శివారులో గల లక్ష్మీనారాయణ ఆలయం ప్రక్కన వెలసిన నాగదేవత విగ్రహానికి కార్తీక శుద్ధ నాగ చవితి సందర్భంగా నాగదేవత విగ్రహానికి పంచామృతాలతో అభిషేక పూజ నిర్వహించారు. అలాగే నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకుడు నరసింహ స్వామి ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. నాగదేవతకు పూజలు గావిస్తే, నాగ దోషాలు తొలగిపోతాయని, సంతాన సిద్ధి, పుత్రాభివృద్ధి కలుగుతాయని ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు నరసింహస్వామి తెలియజేశారు. ఈపూజా కార్యక్రమంలో బాగా పూర్, మన్మథ్, పొట్టిపెల్లి, భక్తులు పాల్గొన్నారు.



ఆహారం కోసం కొంగల విహారం

పచ్చని పంట చేలు, గలగల పారే సెల యేళ్లు, ఆకట్టుకునే చెట్ల కలయికతో ప్రకృతి ఎంత అందమైనదో చెప్పవచ్చు. అందులో భాగంగా రకరకాల పక్షులు ప్రకృతికి మరింత అందం తీసుకొస్తాయి. వీటిలో కొంగల విహారాన్ని చూస్తే ప్రకృతి ప్రేమికులు పరవశించి పోకుండా ఉండరు. పెంబి మండల కేంద్రంలో శనివారం అలాంటి దృశ్యమే ఆవిష్కృతమైంది. గ్రామంలోని ఓ వ్యవ సాయ క్షేత్రంలో తెల్లని కొంగలు సందడి చేశాయి. రైతు పొలంలో గుంపులుగా వచ్చి న కొంగలు ఆహారం కోసం వెతకడం కని పించాయి.

-పెంబి, ఆంధ్రజ్యోతి

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

లోకేశ్వరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయులు రమన్వార్ నారాయణ (లోకేశ్వరం మాజీ సర్పంచ్ కపిల్ బావ) కుటుంబ సభ్యులను ముథోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ శనివారం పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

30న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్

నిర్మల్ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ తెలిపారు.

మనస్తాపంతో యువకుడి బలవన్మరణం

ఉట్నూర్, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి):అటవీ శాఖ బీట్ ఆఫీసర్ మందలించడంతో మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలంలోని నర్సాపూర్(బి) గ్రామపంచాయతీ పరిధిలోని గొట్టిపటార్‌లో జరిగింది. స్థానికులు , కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని అటవీశాఖ ప్లాంటేషన్‌లో గొట్టిపటార్ గ్రామానికి చెందిన వాగ్మారే గౌతమ్(29) పశువులను మేపడానికి శుక్రవారం తీసుకెళ్లాడు. ప్లాంటేషన్‌లో పశువులను మేపవద్దని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయలక్ష్మి మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన గౌతమ్ చేనులోకి వెళ్లి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తన కుమారుడి మృతికి అటవీ శాఖ బీట్ ఆఫీసరే కారణమని మృతుడి తండ్రిభుజంగ్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై బీట్ ఆఫీసర్ విజయలక్ష్మిని వివరణ కోరగా.. నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని 333 కంపార్ట్మెంట్లో పశువులు మేస్తుండగా వాచర్‌తో కలిసి భుజంగరావు ఇంటికి తీసుకువెళ్లి అప్పగించామన్నారు.మరోసారి ప్లాంటేషన్‌వైపు పశువులు రాకుండా చూడాలనిచెప్పడంతో భుజంగరావు తనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దూషించాడని తెలిపారు. భుజంగరావు కుమారుడు గౌతమ్‌నుతాను చూడలేదని అన్నారు.కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



గౌతమ్ (ఫైల్)

పశువులకు టీకాలు వేయించాలి

» పీచరలో పశు వైద్యాధికారి రాథోడ్ జీవన్ » బజార్‌హత్నూర్‌లో కొనసాగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



పీచర గ్రామంలో టీకాలు వేస్తున్న డాక్టర్ రాథోడ్ జీవన్



భోస్రలో..

నేరడిగొండ/బజార్ హత్నూర్,అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నేరడిగొండ మండలం పీచర గ్రామంలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారి రాథోడ్ జీవన్ గ్రామస్తులకు గాలి కుంటువ్యాధి టీకాల వేయించాలని తెలియ జేస్తూ పశువుల యజ మానులు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి టీకాలను తమ పశువులకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.బజార్ హత్నూర్ పోషకులు తమ పశువుల కు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు తప్ప నిసరిగావేయించాలని పశువైద్యాధికారి అహ్మద్ పర్వేజ్ అన్నారు. జాతీయ పశు వ్యాధి నియం త్రణ పథకంలో భాగంగా మండలంలోని భోస్ర, భూతాయి (బీ) గ్రామంలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువుల నోరు కాలిగిట్టల మధ్య పుండు రావడం అధిక జ్వరం పశువుల్లో వ్యాధి లక్షణాలుగా గుర్తించా లన్నారు. ఈ వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందని, వ్యాధివచ్చిన తర్వాత కంటే ముందుగానే నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సిబ్బంది, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

పశువులపై పులి దాడి

» గాదిగూడ మండలంలో సంఘటన



మృతి చెందిన ఎద్దును పరిశీలిస్తున్న పెందుర్ సంతోష్, గ్రామస్థులు

నార్నూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి):ఏజెన్సీప్రాంతం గాదిగూడ మండలం కడ్డోడి గ్రామ అటవీ శివార్ ప్రాంతంలో శనివారం పశువులపై పులిదాడి చేసి హతమార్చిందని గ్రామసులు తెలిపారు.ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్య క్షుడు పెందుర్ సంతోష్ ఇచ్చిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన గెడం తులసిరాం అనే రైతుకు చెందిన పశువులు పంట చేను దగ్గర ఉన్న అడవిలో మేత మేస్తున్న సమయం లో ఆకస్మాత్తుగా పులిదాడి చేయడం పట్ల మృతి చెందినట్లుగా పేర్కొన్నారు.బాధిత కుటుంబానికి అటవీ శాఖ అధికారులు రూ.5లక్షలు నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట గ్రామస్థులు కొట్నాక్ సక్కు మండల అధ్యక్షుడు మడావి యశ్వంత్‌రావు, సిడాంబాపురావు గ్రామస్థులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు ఒకరి మృతి

కుంటాల,అక్టోబరు, 25: (ఆంధ్ర జ్యోతి):కుంటాల మండలంలోని కల్లూరు వాగు సమీపంలో గల చెక్‌డ్యాంలో సునీల్ (22) అనే యువకుడు ప్రమా దవశాత్తు మృతి చెందినట్లు ఏఎస్సై జీవన్‌రావు తెలిపారు. పోలీసులు, కుటుంబీకుల కథనం మేరకు సునీల్ గత 10 సంవత్సరాల క్రితం మహా రాష్ట్ర నుంచి కల్లూరు గ్రామానికి వలస వచ్చి కూలీ పనిచేసుకుంటూ జీవనం గడిపేవాడని, ఇతనికి మూర్ఛ వ్యాధి ఉందని అయితే శనివారం కల్లూరు చెక్‌డ్యాం సమీపంలో చేపల వేటకు వెళ్లాడు. చేపలు పట్టే సమయంలో మూర్ఛవ్యాధి రావడంతో నీటి లో మునిగి పోతుండగా స్థాని కులు గమనించి రక్షించే ప్రయత్నం చేసినప్పటికి నీటిలో మునిగిమృతి చెందినట్లు తెలి పారు.ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.

బ్లాక్ మెయిల్‌కు పాల్పడ్డ ఇద్దరి అరెస్టు

మావల,అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి):స్నేహం పేరుతో దగ్గరై ఓవిద్యార్థిని ఫోటోలు తీసుకోని మానసిక వేధింపులకు పాల్పడ్డ ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు మావల సీఐ స్వామి కర్రే తెలిపారు.. పట్టణానికి చెందిన షేక్ సల్మాన్ ఆటో డ్రైవర్ ఇమ్రాన్ ఖాన్ చికెన్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వీరికి ఏఎన్ఎం విద్యార్థిని అదే బ్యాచ్ వ్యక్తి ద్వారా పరిచయం చేసుకున్నారు. ఇటీవల పుట్టిన రోజు వేడుక పేరుతో గాంధీ పార్క్‌లో దగ్గరగా ఫోటోలు తీసుకున్నారు. అయితే ఆ విద్యార్థినిని ప్రేమిస్తున్నట్లు సల్మాన్ వేధించాసాగాడు. సల్మాన్ ప్రేమను నిరకారించడంతో పార్క్‌లో తీసుకున్న ఫోటోలను దుర్వినియోగం చేస్తానని బెదిరించాడు. అంతేకాకుండా ఈ నెల 20వ తేదీన బయట కలవాలని లేకుంటే ఫోటోలను బహిర్గతం చేస్తానని బ్లాక్ మెయిల్‌కి పాల్పడ్డాడు. బాధితురాలు మావల పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మావల పోలీసులు పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో నిందుతులను అరెస్టు చేశారు. వీరి నుంచి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నట్లు సీఐ తెలిపారు.

పోస్టుమార్టం లేకుండానే
మృతదేహాన్ని ఎత్తుకెళ్లిన బంధువు

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : సాధారణంగా ప్రభుత్వ ఆస్పత్రులకు ఆత్మహత్యకు పాల్పడితే, అనుమానస్పద మృతి జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం అవసరం. అయితే తాజాగా రిమ్స్ ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తి కాకుండానే మృతదేహాన్ని బంధువు ఎత్తుకెళ్లిన ఘటన కలకలం రేపింది. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా కిన్వట్ తాలూకా బిల్గావ్‌కు చెందిన గిరిజన రైతు కనకె నారాయణ (60) శనివారం తన చేనులో మధ్యాహ్నం పురుగుల మందు తాగాడు. కుటుంబీకులు, బంధువులు ఆయనను చికిత్స కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తీసుకెళ్లగా.. ఇక్కడికి వచ్చిన తర్వాత అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం జరిగిన తర్వాత మృతదేహాన్ని అప్పగిస్తామని బంధువులకు చెప్పగా.. మృతుడి అల్లుడు పోస్టుమార్టం అవసరం లేదని, మృతదేహాన్ని తీసుకుపోతామని అక్కడ డాక్టర్, పోలీసులను నెట్టి వేసి మరీ.. ఒక వాహనంలో మృతదేహాన్ని పంపించాడు. వెంటను తేరుకున్న పోలీసులు, రిమ్స్ సెక్యూరిటీ అల్లుడిని ఇక్కడే ఉంచేశారు. పోస్టుమార్టం కాని మృతదేహం కోసం మహారాష్ట్ర పోలీసులకు సమాచారం ఇచ్చారు. చివరికి బంధువులు తిరిగి మృతదేహాన్ని రిమ్స్‌కు తీసుకురావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. శవానికి రిమ్స్‌లో పోస్టుమార్టం పూర్తి చేసి బందువులకు అప్పగించగా... తమకు తెలియక అలా ప్రవర్తించామని క్షమించాలని బంధువులు ఇక్కడి డాక్టర్లు, పోలీసులను కోరడం గమనార్హం.

రాజురా పాఠశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన

లోకేశ్వరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండలంలోని ప్రాథమిక పాఠశాల రాజురా నాలుగవ తరగతి ఐదో తరగతి విద్యార్థులు శనివారం రాజురాలోని గ్రామ పంచాయతీ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ను సందర్శించారు. అదే మాదిరిగా శనివారం లోకేశ్వరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మండల విద్యావనరుల కేంద్రం, గవర్నమెంట్ హాస్పిటల్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





నల్దుర్తిలో సఫారీలో ప్రయాణం చేస్తున్న న్యాయాధికారి



కరెంటు కోసం.. ఎదురుచూపు!



సోముగూడ గ్రామం

జిల్లాలోని అనేక మారుమూల గిరిజన పల్లెలకు గత 50 ఏళ్ల నుంచి కరెంటు సౌకర్యం అందడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ గ్రామాలకు కరెంటు సౌకర్యం వస్తుందని గిరిజనులు ఆశ పడ్డారు. అయితే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పల్లెలకు కరెంటు సౌకర్యం అందించే విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా జిల్లాలోని పెంబి, కడెం మండలాల్లోని 16 గ్రామాలు కరెంటు సౌకర్యం కోసం ఎదురు చూస్తున్నాయి. కాగా ఇందులో నుంచి మూడు గ్రామాలకు ఇప్పటి వరకు సింగిల్ ఫేస్ కరెంటు సౌకర్యం కూడా లేకపోవడంతో ఆ గ్రామాలన్నీ అంధకారంలోనే మగ్గుతున్నాయి. మరో 13 గ్రామాల గిరిజనులు మాత్రం త్రీ ఫేస్ కరెంటు సౌకర్యం కోసం అటు అధికారులు ఇటు ప్రజా ప్రతినిధుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఎన్నికల సమయంలో నేతలంతా ఈ గ్రామాలకు వెళ్లి కరెంటు సౌకర్యం కల్పిస్తామంటూ హామీల వర్షం కురిపించడం రివాజుగా మారింది. ఎన్నికల తర్వాత ఈ పల్లెల వైపు ఏ ఒక్క నేత కూడా కన్నెత్తి చూడడం లేదంటున్నారు.

- విద్యుత్ శాఖ అనుమతులు లేక అంధకారంలో 13 పల్లెలు
- కాంగ్రెస్ సర్కారైనా పట్టించుకోవాలని గ్రామస్థుల వేడుకోలు

నిర్మల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికే చాలా సార్లు మూడు గ్రామాలకు సింగిల్ ఫేస్ కరెంటు, మరో 13 గ్రామాలకు త్రీ ఫేస్ కరెంటు సౌకర్యం కల్పించేందుకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. దీనికి సంబంధించి అటవీశాఖ అనుమతి తప్పనిసరి కావడంతో విద్యుత్ శాఖ అధికారులు ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం కల్పించే విషయంలో వెనుకడుగు వేయాల్సి వస్తోంది. అప్పటి ప్రభుత్వం అటవీ శాఖ ద్వారా అనుమతులు సాధించడంలో పూర్తిగా విఫలమైందన్న ఆరోపణలున్నాయి. గ్రామాలన్నీ కవ్వాల్ అభయారణ్యం పరిధిలో ఉన్నందున ఇక్కడ అటవీ శాఖ అనుమతులు సాధించడం కష్టతరంగా మారింది.

కరెంటు కోసం ఏళ్ల నుంచి ఎదురు చూపులు

కరెంటు కోసం మొత్తం 16 గ్రామాలు ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్నాయి. ఇందులో నుంచి మూడు గ్రామాలు అసలే కరెంటు సౌకర్యానికి నోచుకోక తల్లడిల్లుతుండగా మరో 13 గ్రామాలు త్రీ ఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. పెంబి మండలంలోని పోచంపల్లి (సోముగూడ), పెదరాగి దుబ్బ, గోధుమల గ్రామాలకు ఇప్పటి వరకు సింగిల్ ఫేస్ కరెంటు సౌకర్యం కూడా లేదు. అలాగే ఇదే మండలంలోని జీడిమల్లి తండా, గోరి పెద్దయ్య గూడెం, కోరికంటి, ఉసాగుట్ట, రాగిగూడ, జంగుగూడ, సాకిగూడ, రామగూడ, కొత్తగూడ, ఇస్లాంపూర్, కడెం మండలంలోని గండి గోపాల్‌పూర్, ఇస్లాంపూర్, మీది చింత గ్రామాలు త్రీఫేస్ కరెంటు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నాయి.

ఆటంకం అవుతున్న అటవీ శాఖ అనుమతులు

పెంబి, కడెం మండలాల్లోని 16 గిరిజన గ్రామాలు కవ్వాల్ అభయారణ్యం పరిధిలోకి వస్తుండడంతో ఆ గ్రామాలకు కరెంటు సౌకర్యం అందించలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం కల్పించాలంటే అటవీ శాఖ అనుమతులు తప్పనిసరి. అయితే తమకు ఎక్కడైనా ఓ చోట 23 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే ప్రత్యామ్నాయంగా తాము అనుమతులు జారీ చేస్తామంటూ గతంలో అటవీ శాఖ షరతులు విధించింది. ఈ షరతులపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు అప్పటి కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోగా భైంసా ప్రాంతంలో అటవీ శాఖకు 23 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కాగా నిబంధనలు మారాయని అంటూ మరోసారి అటవీ శాఖ కొత్త మెలిక పెట్టింది. కొత్తచట్టం ప్రకారం తమకు కేటాయించిన 23 ఎకరాలకు తోడుగా మరో 23 ఎకరాలు కేటాయిస్తేనే అనుమతులు జారీ చేస్తామంటూ స్పష్టం చేసింది. దీంతో మళ్లీ కథ మొదటికి వచ్చినట్లయింది. అటవీ శాఖ కోరుకున్న విధంగా అదనంగా 23 ఎకరాల స్థలం సేకరించాల్సిన బాధ్యత రెవెన్యూ యంత్రాంగంపై ఉంటుంది. అటవీ, విద్యుత్, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లోపించడంతో అదనపు స్థలం కేటాయింపు వ్యవహారమే కాకుండా విద్యుత్ సౌకర్యం అందించే విషయమై ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి.

> **మా గోడు పట్టించుకోండి**
>
> చాలా ఏళ్ల నుంచి తాము కరెంటు కోసం ఆఫీసర్లు, లీడర్ల చుట్టూ తిరుగుతున్నాం. ఇప్పటి వరకు ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. తమ తల్లితండ్రులు, తాము తమ పిల్లలంతా చీకట్లోనే గడుపుతున్నాం. కాంగ్రెస్ సర్కార్ తమ గోడును పట్టించుకోవాలి. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు స్పందించి కరెంటు సౌకర్యం కల్పించేందుకు సర్కార్ ద్వారా కృషి చేయాలి.
>
> » జేతు కోసగుట్ట, పెంబి

కాంగ్రెస్ సర్కార్ కరుణించాలంటూ వేడుకోలు

గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ సర్కార్ తమ గ్రామాలకు కరెంటు సౌకర్యం కల్పించాలంటూ కడెం, పెంబి మండలంలోని 16 గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా అటవీశాఖ అనుమతులు ఎలాగైన సాధించాలని వారంతా వేడుకుంటున్నారు. అటవీశాఖ కోరుతున్న విధంగా ఎక్కడైనా అదనంగా స్థలం కేటాయించాలని ఆ గ్రామాల ప్రజలు సూచిస్తున్నారు. తామంతా ఏళ్ల నుంచి కరెంటు సౌకర్యం కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ అప్పటి ప్రభుత్వా లు పట్టించుకోలేదని కాంగ్రెస్ సర్కార్ తమ గోడును పరిష్కరించాలని పెంబి, కడెం మండలంలోని 16 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వన్య సంరక్షణకు అందరూ పాటుపడాలి

● జిల్లా సీనియర్ సివిల్ న్యాయాధికారి రాధిక

మామడ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : అడవులతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని జిల్లా సీనియర్ సివిల్ న్యాయాధికారి రాధిక అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అడవులతో స్వచ్ఛమైన గాలి, నీరు, ఆశ్రయం, ఆహారానికి మూలాధారాలు లభిస్తాయన్నారు. వీటిని రక్షించే బాధ్యత అందరిపై ఉందని, అటవీ సంపద భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అడవులలోని వన్యప్రాణులకు హాని తలపెడితే చట్టపరమైన కఠినచర్యలుంటాయని ఆమె పేర్కొన్నారు. నల్దుర్తి గ్రామ సమీపంలోని తుర్కం చెరువు, ఏకో టూరిజం స్థలాన్ని సందర్శించి వివిధ రకాల పక్షులను బైనాక్యులర్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారిని నాగిని భాను, ఎస్ఆర్వో శ్రీనివాసరావు, రామకృష్ణారావు, డీఆర్వో నజీర్‌ఖాన్, ఎఫ్ఎస్వో శ్రీనివాస్, అన్నపూర్ణ, జాఫర్, న్యాయవాదులు, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.

ఏకో టూరిజం ప్రదేశాన్ని సందర్శించిన జిల్లా న్యాయాధికారి

మామడ : మండలంలోని నల్దుర్తి అటవీ ప్రాంతంలో గల తుర్కం చెరువు ఏకో టూరిజం ప్రాంతాన్ని ఫారెస్ట్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అటవీ క్షేత్రాలను సందర్శించినట్లయితే మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి పక్షులు వస్తాయని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్వో నాగిని భాను, రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, రామకృష్ణారావు, డీఆర్‌డీవో నజీర్ ఖాన్, ఎఫ్ఎస్వోలు శ్రీనివాస్, అన్నపూర్ణ, న్యాయవాదులు వెంకట రమణ, రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మస్కాపూర్ ఘటనపై బీసీ సంక్షేమ శాఖ సీరియస్



వివరాలు సేకరిస్తున్న అధికారులు

ఖానాపూర్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల బీసీ బాలుర వసతి గృహంలో చోటుచేసుకున్న ఘటనపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధికారులు సీరియస్ అయినట్లు తెలిసింది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం శనివారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ అధికారి సత్యనారాయణ రెడ్డి, డీసీపీవో రాజులతో కూడిన బృందం మస్కాపూర్‌లోని ప్రభుత్వ బాలుర బీసీ వసతి గృహంలో, మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విచారణ నిర్వహించారు. ఇటు విద్యార్థుల నుంచి అటు ఉపాధ్యాయుల నుంచి జరిగిన ఘటనపై వివరాలు సేకరించారు. ఈ విచారణ తాలూకు పూర్తిస్థాయి నివేదికను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌కు పంపనున్నట్లు విచారణ బృందం పేర్కొంది. ఈ ఘటనపై ఓ వైపు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు విచారణ నిర్వహించగా మరోవైపు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో విచారణ నిర్వహించారు.

నేడు భైంసాలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు



మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘచాలక్ సాధుల కృష్ణదాస్

భైంసా, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): భైంసాలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది వేడుకలు జరుగనున్నాయి. మహిషా ఆర్ఎస్ఎస్ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికబద్ధమైన చర్యలు చేపట్టారు. భైం సా పురవీధుల్లో ఆర్ఎస్ఎస్ శ్రేణులు పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కాటన్ యార్డులో బహిరంగ సభ చేపట్టనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పిప్రి కాలనీ పరిధిలోని రాంలీలా మైదానం, కిసాన్‌గల్లి శ్రీ సరస్వతీ శిశు మందిర్ నుంచి పథ సంచలన్ కార్యక్రమాలు ప్రారంభం కానున్నా యి. రెండు బృందాలు పుర వీధుల మీదుగా పథ సంచలన్ ద్వారా కాట న్ మార్కెట్ యార్డుకు సాయంత్రం 5గంటలకు తరలిరానున్నాయి. ఆర్ఎస్ఎస్ శ్రేణులు పట్టణ పరిధిలోని ప్రతిహిందువుల ఇళ్లకు, వ్యాపార సంస్థలకు వెళ్లి ఉత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలు అందచేశాయి. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్స వ వేడుకలకు పోలీసుశాఖ భారీ బందోబస్తు చర్యలు చేపట్టింది. బందోబస్తులో భాగంగా పట్టణ పరిధిలో ఆరు పోలీసు పికెట్లు ఏర్పాటు చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

● జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్‌అహ్మద్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎప్పటి కప్పుడు పూర్తిచేస్తూ ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్‌అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పలువురు ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా మండలాల వారీగా ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తిచేస్తూ ఉండాలని చెప్పారు. అనుమతులు లభించిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక, ఇతర ముడిపదార్థాల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దశల వారీగా నిర్మాణ పనులు సంబంధిత అప్లికేషన్‌లో పొందుపరుస్తూ ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్ : అర్హులైన ప్రతి వికలాంగులకు యూడీఐటీ కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె అన్ని జిల్లాల స్థానికసంస్థల అదనపు కలెక్టర్ల తో యూడీఐడీ కార్డుల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడుతూ... వికలాంగుల ధ్రువీకరణ కోసం చేపట్టే శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ... జిల్లాలో వికలాంగుల ధ్రువీకరణ శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలకు సుమారు 12 శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 960 యూడీఐటీ కార్డులు అర్హులకు అందజేసినట్లు తెలిపారు. దశల వారీగా అర్హులైన ప్రతి వికలాంగుడికి కార్డులు అందించే చర్యలు కొనసాగుతున్నాయన్నారు. వికలాంగులందరూ శిబిరాలకు హాజరయ్యేలా అధికారులు పని చేస్తున్నారని తెలిపారు. కాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ, సంక్షేమ శాఖ, వైద్య శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

● బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



మామడలో శంకుస్థాపన చేస్తున్న బీజేఎల్పీ నేత



మునిపెల్లిలో పరామర్శిస్తున్న దృశ్యం

మామడ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధి కోసం కృషిచేస్తానని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తాండ్ర, కమల్‌కోట్ ఒక్కో గ్రామానికి మంజూరైన రూ.40 లక్షలు, అలాగే బండల ఖానాపూర్ గ్రామానికి మంజూరైన రూ.25 లక్షల నిధులతో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామాల్లోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కమల్‌కోట్ గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, మేడిసెమ్మె రాజు, జిల్లా నాయకులు బాపురెడ్డి, కోండ్ర రాజారెడ్డి, తక్కల రమణ రెడ్డి, విలాస్, బీజేపీ మండ అధ్యక్షుడు రంజిత్ కుమార్, రమణారెడ్డి, ముత్యం, బాలయ్య ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత..

సోన్ : సోన్ మండల కేంద్రానికి చెందిన కట్టే కళ్యాణ్‌కి అనారోగ్యం కారణంగా మెరుగైన చికిత్స నిమిత్తం రూ.3,50,000ల సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. మొత్తంగా రూ.10,30,000లు మంజూరు చేయించినట్లు తెలిపారు.

లక్ష్మణచాందలో పర్యటన..

లక్ష్మణచాంద : నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం మండలంలో పర్యటించారు. పార్‌పెల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.40 లక్షల నిధులతో భూమిపూజ చేశారు. మునిపెల్లి గ్రామంలో మాజీ నీటిసంఘం అధ్యక్షుడు నల్ల సంజీవ్ రెడ్డి మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే చింతల్‌చందా, లక్ష్మణచాంద గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మేడిసెమ్మె రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, తక్కల రమణారెడ్డి, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులున్నారు.

కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో ఎస్పీ సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్‌రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : పోలీసుకార్యాలయంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించినట్లు ఎస్పీ జానకిషర్మిల అన్నారు. కేసుల దర్యాప్తు పూర్తయ్యాక కోర్టు విచారణ దశలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ... కోర్టు పనితీరు సమీక్షించి, గత నెలలోని పెండింగ్ కేసుల స్థితిగతులు, సాక్ష్యాధారాల సమర్పణ, హాజరు శాతం వంటి అంశాలను విశ్లేషించారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో కోర్టు డ్యూటీపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. కోర్టు హాజరు సమయానికి పూర్తిస్థాయిలో న్యాయపరమైన ప్రామాణికతతో ఉండేలా ప్రతి ఆఫీసర్ జాగ్రత్త వహించాలని సూచించారు. కేసుల రికార్డులు, సాక్ష్యాధారాల సమర్పణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని, న్యాయ నిర్వహణలో పాదర్శకత, ఖచ్చితత్వం ప్రతీ పోలీస్ అధికారుడి బాధ్యత అని పేర్కొన్నారు. సాక్షులు, దర్యాప్తు అధికారులు కోర్టులో సమయానికి హాజరు కావడం వల్ల కేసులు త్వరగా పరిష్కారం పొందుతాయని, బాధితులకు న్యాయం చేకూరుతుందని ఆమె గుర్తు చేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్లు తమ పనితీరును మరింత మెరుగుపరచుకోవాలని, కోర్టు నుంచి వచ్చే ఆదేశాలపై తక్షణ స్పందన అవసరమని సూచించారు. సమావేశంలో ఎస్పీ జానకి షర్మిలతో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రవీంద్రనాయక్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి

● ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసారూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని ముథోల్‌ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండలంలోని వటోలి గ్రామంలో శనివారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కో-ఆర్డినేటర్ ప్రిన్సిపాల్ బుచ్చన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. 25 నుంచి 31వ తేదీ వరకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ అంటేనే సామాజిక సేవ, అంకిత భావం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవ ముఖ్యఉద్దేశమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. బుచ్చయ్య మాట్లాడుతూ.... కళాశాల విద్యార్థులతో క్రమశిక్షణతో పాటు క్యాం పస్ టు విలేజ్ అన్న నినాదంతో గ్రామ చైతన్యంలో భాగంగా ఈ వటోలి గ్రామాన్ని ఎన్నుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు అరె రాజు, డాక్టర్ ఓంప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్, సీపీడీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, బాజీరావు పాటిల్, మనో జ్, గ్రామ మాజీసర్పంచ్ సచిన్, అధ్యాపకులు డాక్టర్ భీమ్ రావు, డాక్టర్ పీజీ రెడ్డి, రవి కుమార్, డాక్టర్ శంకర్, గుంత సుధాకర్, డాక్టర్ సంతోష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రాధాన్యత మేరకు అభివృద్ధి...

భైంసా : నియోజక వర్గ పరిధిలో ప్రాధాన్యతననుసరిస్తూ ప్రగతికి బాటలు వేస్తున్నామని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్ పేర్కొన్నారు. శనివారం భైంసాలోని బృందావన్ గార్డెన్స్‌లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇందులో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మెన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్, ఫారుఖ్ అహ్మద్, మిర్జాపూర్ పీఏసీఎస్ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ సిద్దంవార్ వివేక్, బీజేపీ భైంసా పట్టణ, మండల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ బి. గంగాధర్, జై జవాన్ సేవా సమితి అధ్యక్షులు ఎనుపోతుల మల్లేశ్వర్, బీజేపీ ప్రతినిధి బోస్లే పండిత్ రావ్ పాటిల్,బీజేవైఎం ప్రతినిధి గంగా ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

నిర్మల్ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ స్థాయిలో జలశక్తి విభాగంలో గుర్తింపు పొంది కేంద్ర మంత్రితో అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌ను శనివారం సన్మానించారు. కార్యక్రమంలోఅడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్, జిల్లా నాయకులు టి. వెంకట రాజ్యం, జాడి శ్రీనివాస్, ఎస్. బాలాజీ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయండి

నిర్మల్ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటీవ్ రివిజన్) ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో, పకడ్బందీగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్‌ను వినియోగించుకోండి

● కో-ఆర్డినేటర్ రవీంద్రకుమార్

నర్సాపూర్(జి), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : కొత్తగా ప్రారంభించిన ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ ఎం.రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసైటీ (టీవోఎస్ఎస్) ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ విద్యను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓపెన్ ఎస్ఎస్‌సీలో 35, ఓపెన్ ఇంటర్‌లో 25 అడ్మిషన్లు ఇప్పటికే పూర్తయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపెన్ విద్యకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 31వ తేదీ చివరి అవకాశమని తెలిపారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఆదివారం నుంచి తరగతులు నిర్వహిస్తారని, అదేవిధంగా వారికి స్టడీ మెటీరియల్ కూడా అందిస్తామని పేర్కొన్నారు. స్టడీ మెటీరియల్ కోసం అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ అయిన దర్శనం దేవేందర్ (ఫిజికల్ డైరెక్టర్)ని సంప్రదించాలని సూచించారు. అడ్మిషన్ పొందిన అభ్యర్థులు ఆదివారం తప్పనిసరిగా హాజరు కావాలని కో-ఆర్డినేటర్ రవీంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు.